www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
సోమవారం 21, అక్టోబర్ 2024
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :218 | పేజీలు : 04 | వెల : 05

నిఘా నీడలో..



- తొలిరోజు ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్ ..
- నేటి నుంచి 27వ తేదీ వరకు పరీక్షలు
- మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరు
- 46 పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
- ప్రతి సంటర్ వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్

4

వీరులారా వందనం

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

04

పాసింగ్ ఫ్రాడ్!

అక్రమాలకు కేరాఫ్ గా పౌరసరఫరాల సంస్థ గోదాములు



- సీఎంఆర్ డెలివరీ జరుగుతున్న గోదాముల వద్ద ముందస్తు డీల్
- రీసైక్లింగ్ బియ్యం పాసింగ్ కు ఫిక్స్ డ్ ముడుపులు
- ఏసీకే లెక్కన రైస్ మిల్లర్ల నుంచి వసూళ్ల పర్వం
- దందాలో పాసింగ్ ఏజెంట్లు, టీఏలు, గోదాముల ఇంఛార్జీలు
- కొన్ని జిల్లాల్లో అన్నీ తామై వ్యవహరిస్తున్న కొందరు టీఏలు
- సివిల్ సప్లై గోడౌన్ల వద్ద పీడీఎస్ రైస్ పాసింగ్ తీరుపై 'అక్షరదర్బార్'లో ప్రత్యేక కథనాలు

పౌర సరఫరాల సంస్థ నిర్వహిస్తున్న గోదాములు అక్రమాలకు కేరాఫ్ గా మారుతున్నాయి. ఈ గోదాముల వద్ద పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా భావిస్తున్నారు. అక్రమార్జన కోసం అవకాశాలను క్యాష్ చేసుకుంటున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) గోదాముల వద్ద రేషన్ డీలర్లకు తూకం వేయకుండా బ్యాగు లెక్కన అందజేస్తూ పీడీఎస్ రైస్ ను పెద్ద మొత్తంలో మిగుల్చుకుని ఆదాయాన్ని పంచుకుంటున్న విషయం తెలిసిందే. ఇదిలాఉంటే రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేసే సివిల్ సప్లై గోదాముల వద్ద కూడా భారీగా ఫ్రాడ్ జరుగుతున్నట్లు తెలిసింది. ఇక్కడ రైస్ మిల్లర్లు డెలివరీ చేసే సీఎంఆర్ పాసింగ్ లో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో తమకు కేటాయిస్తున్న ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మిల్లింగ్ చేసి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ డెలివరీ చేస్తారు. అయితే సర్కార్ తమకు ఇస్తున్న ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తున్న రైస్ మిల్లర్లు కొందరు తక్కువ ధరకు లభిస్తున్న పీడీఎస్ రైస్ ను కొనుగోలు చేసి రీసైక్లింగ్ ద్వారా సీఎంఆర్ గా పౌరసరఫరాల సంస్థకు డెలివరీ చేస్తున్నారు.

ఈ అక్రమ దందాలో సివిల్ సప్లై గోదాముల వద్ద పనిచేస్తున్న పాసింగ్ ఏజెంట్ నుంచి మొదలుకొని టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ), గోదాము ఇంచార్జి వరకు భాగస్వాములు అవుతున్నట్లు తెలిసింది. రీసైక్లింగ్ రైస్ ను పాసింగ్ చేసినందుకు వీరిలో ఒక్కొక్కరు ఏసీకే లెక్కన ఫిక్స్ డ్ ముడుపులను రైస్ మిల్లర్ల నుంచి దండుకుంటున్నట్లు సమాచారం. ముఖ్యంగా టీఏలు ఈ చీటింగ్ బాగోతంలో కీలక పాత్ర వహిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రీసైక్లింగ్ జరుగుతున్న పీడీఎస్ రైస్ తిరిగి పౌరసరఫరాల సంస్థ గోదాములకు సీఎంఆర్ రూపంలో చేరుతుంది. కొద్ది నెలల నుంచి సీఎంఆర్ డెలివరీ గోదాముల వద్ద అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయినట్లు తెలుస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా కొత్త జిల్లా పరిధిలోగల పౌరసరఫరాల సంస్థ సీఎంఆర్ డెలివరీ గోదాముల వద్ద పాసింగ్ ఏజెంట్, టీఏల దందా, వీరికి గోదాము ఇంచార్జిల సహకారం, సీఎంఆర్ రూపంలో మిల్లర్లు తెస్తున్న పీడీఎస్ రైస్ గోదాముల వద్ద పాసింగ్ అవుతున్న విధానం, పాసింగ్ కోసం రైస్ మిల్లర్లు ఇస్తున్న ముడుపులు, ఆయా జిల్లాలో టీఏలు ఎంతమంది ఉన్నా వారిలో ఒక టీఏ మాత్రమే అక్రమాలకు అన్నీ తానై వ్యవహరిస్తుండటంపై 'అక్షరదర్బార్' లో రేపటి నుంచి వరుస కథనాలు.

- అక్షరదర్బార్, నిఘావిభాగం

- దర్జాగా ఇసుక జీరో దందా
- కాటారం సబ్ డివిజన్ లో ఇసుకాసురులు
- విలాసాగర్ లో రెచ్చిపోతున్న మాఫియా
- ఎస్కార్ట్ చేస్తూ దాటిస్తున్న స్మగ్లర్లు
- క్వారీల్లో ఇసుక జీరో దందా

అర్ధరాత్రి ఇసుక దొంగలు!

03

కటిక అర్ధరాత్రి సమయంలో ఇసుక దొంగలు బయలుదేరుతున్నారు. అర్ధరాత్రే అనువైన సమయమని ఇసుక స్మగ్లింగ్ కు తెరలేపుతున్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో ఇసుక స్మగ్లర్లుగా పేరుగాంచిన కొందరు వ్యక్తులు రెచ్చిపోతుండగా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్న సంబంధిత శాఖల అధికారులు మమహా అనిపిస్తున్నారు. ఇంకో విషయమేమిటంటే అడ్డొస్తే అర్ధరాత్రి ఏం చేయడానికైనా సరే సాహిసించే రౌడీ షీటర్లను ఎస్కార్ట్‌గా పెట్టుకుని దందాను సదరు స్మగ్లర్లు నడిపిస్తుండగా పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు ఇక్కడంతా మాకు మామూళ్లేనని పరోక్షపు సమాధానాలిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. – అక్షర దర్బార్, కాటారం

విషాదం

మానుకోట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు
ఇద్దరు ఇంటర్ విద్యార్థుల దుర్మరణం

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. జిల్లా కేంద్రం సమీపంలో కంబాలపల్లి - జమాండ్లపల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం...
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పొనుగోడు గ్రామానికి చెందిన రామ్ చరణ్, అరుణ్ అనే ఇద్దరు ఇంటర్ విద్యార్థులు ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ కళాశాలకు వెళ్తున్నారు. మహబూబాబాద్ వైపు నుంచి గూడూరువైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

– అక్షరదర్బార్, మహబూబాబాద్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

వరంగల్ డీఎంహెచ్ వోను సస్పెండ్ చేయాలి

ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

అక్షర దర్బార్, నర్సంపేట : అక్రమాలకు పాల్పడుతున్న వరంగల్ జిల్లా వైద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని పలు ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వరంగల్ డీఎంహెచ్ ఓ వెంకట రమణ స్టాఫ్ నర్స్ రిక్రూట్మెంట్ లో మెరిట్ ఉన్న వ్యక్తుల వద్ద లంచాలు తీసుకోవడమేగాక పల్లె వెలుగు పోస్టింగ్ కోసం డాక్టర్ల నుండి డబ్బులు తీసుకోవడం, కంటి వెలుగు ప్రోగ్రాంలో ప్రతి యూనిట్ కు ఒక వాహనాన్ని ఏర్పాటు చేసే దానిలో పూర్తిస్థాయిలో వాహనాలు కేటాయించకుండా అవినీతికి పాల్పడినట్లు వారు వినతిపత్రంలో ఆరోపించారు. ప్రైవేటు ఆసుపత్రి రెన్యువల్ కోసమని డాక్టర్ల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని, గ్రామాల్లో ఆర్ఎంపీల వద్ద డబ్బులు వసూలు చేశాడని, వీటన్నిం టిలో బాధ్యులైన సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు ఎం ఎస్ పి రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్, మాదిగ, ఏబీఎ స్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బీఆర్ఎస్ ఎస్ సి సెల్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి కల్లెపెల్లి సురేష్,కొడ పాక రాజేందర్,కొండపాక రాకేష్, రఫీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇస్తున్న నాయకులు

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ, ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా దళిత బిడ్డలను ప్రకటించడంతో పరకాల బస్టాండ్ కూడలి వద్ద ఉమ్మడి పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పూరెల్ల సూర్యం, గోవింద సురేష్, ఒంటీరు వరుణ్, మడికొండ సంపత్, ఒంటేరు సుధాకర్, మడికొండ చంగల్, మేకల దేవరాజ్, తిక్క రామకృష్ణ, బొచ్చు రవికుమార్, ఎం.డి యాకూబ్ పాషా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

విలేఖరిపై దాడి అమానుషం

టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్

అక్షర దర్బార్ మల్హార్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి నిట్టా సుదర్శన్ పై దుండగులు మారణా యధాలతో దాడి చేయడం అమాను షమని,అట్టి దాడిని తీవ్రంగా ఖండి స్తున్నట్లుగా టియుడబ్ల్యూజె (ఐజేయు) జయశంకర్ భూపాల పల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ ప్రహశిత్

విద్యార్థుల ఒత్తిడి నివారణకు మానసిక శిక్షణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మెంటల్ హెల్త్ లో భాగంగా ప్రముఖ వ్యక్తి డాక్టర్ ప్రహశిత్ సైక్రియాట్రిస్ట్ ఒత్తిడి నిర్వహణ గూర్చి మరియు ఒత్తిడి తగ్గించుకోవడానికి బాక్స్ బ్రీతింగ్ టెక్నిక్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి కార్యక్రమంలో రాయపర్తి మెడికల్ ఆఫీసర్ స్వాతి పాల్గొని అయోడిన్ లోపిస్తే వచ్చే వ్యాధుల గూర్చి వివరించి విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సర్దార్ పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి..

- గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్

అక్షర దర్బార్,కేసముద్రం : పోలీస్ అమరవీరుల త్యాగాలను భావితరాలు ఎప్పటికీ స్మరించుకోవాలని గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ అన్నారు.సోమవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రస్తుత సమాజ పరిరక్షణలో పోలీస్ వారి పాత్ర ఎంత అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై మురళీధర్ రాజ్,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా బొట్టు రమేష్ మాట్లాడుతూ..పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ బాధ్యతాయుతంగా సమాజంలో జీవించాలన్నారు.అనంతరం ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ..విద్యార్థులకు డయల్ 100,సైబర్ నేరాలు,చైల్డ్ లైన్,షీటీమ్స్ వంటి సేవలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కేసముద్రం మండల కమిటీ వారు నిర్వహించడం సంతోషకరమన్నారు.వీరు భవిష్యత్ లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్,గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు లచ్చిరామ్,రవి,ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి, సంధ్య,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎస్సై

మాట్లాడుతున్న అంబాల చంద్రమౌళి

మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి

అక్షర దర్బార్,భూపాలపల్లి: వరంగల్ జిల్లాలో ఈనెల 26న జరిగే మాదిగల ధర్మ యుద్ధం మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం. గ్రూప్–1 గ్రూప్–2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే పూర్తిచేసే పనిలో ఉన్నారని. మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ గౌరవ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ఎం ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి , ఎమ్మార్పీ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి సుమన్, అంబాల అనిల్, మండల సీనియర్ నాయకులు నేర్పటీ అశోక్, మోరే రవి,మంద కిరణ్, మంచినీళ్ల వైకుంఠం,బొడికల శ్రీకాంత్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ స్థలాన్ని మార్చాలి

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలంలో నూతనంగా మంజూరైన 33/11 కెవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు స్థలాన్ని మార్చాలని ఎంసీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసముద్రం మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసిందని తెలిపారు. ఇట్టి సబ్ స్టేషన్ ను కేసముద్రం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసేందుకు అధికారులు స్థలాన్ని పరిశీలించారని తెలిపారు. అయితే భవిష్యత్తులో కేసముద్రం మునిసిపాలిటీ అయ్యే అవకాశాలు ఉండడంతో ప్రత్యామ్నాయంగా కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారులోని ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మర్రిపెల్లి మొగిలి, బిచ్చనాయక్, ప్రతాప్ రావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

అర్ధరాత్రి ఇసుక దొంగలు!

- దర్జాగా ఇసుక జీరో దందా
- కాటారం సబ్ డివిజన్ లో ఇసుకాసురులు
- విలాసాగర్ లో రెచ్చిపోతున్న మాఫియా
- ఎస్కార్ట్ చేస్తూ దాటిస్తున్న స్మగ్లర్లు
- క్వారీల్లో ఇసుక జీరో దందా

అక్షర దర్బార్, కాటారం : కటిక అర్ధరాత్రి సమయంలో ఇసుక దొంగలు బయలుదేరుతున్నారు. అర్ధరాత్రే అనువైన సమయమని ఇసుక స్మగ్లింగ్ కు తెరలేపుతున్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో ఇసుక స్మగ్లర్లుగా పేరుగాంచిన కొందరు వ్యక్తులు రెచ్చిపోతుండగా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్న సంబంధిత శాఖల అధికారులు మమహా అనిపిస్తున్నారు. ఇంకో విషయమేమిటంటే అడ్డొస్తే అర్ధరాత్రి ఏం చేయడానికైనా సరే సాహిసించే రౌడీ షీటర్లను ఎస్కార్ట్గా పెట్టుకుని దందాను సదరు స్మగ్లర్లు నడిపిస్తుండగా పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు ఇక్కడంతా మాకు మామూళ్లేనని పరోక్షపు సమాధానాలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

కాటారం సబ్ డివిజన్ లో ఇసుకాసురులు

కాటారం సబ్ డివిజన్ లో పేరు మోసిన ఇసుకాసురులు రాజ్యమేలుతున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంగా ఉండే కాటారం, మహదేవపూర్ మండలాల్లో ఇసుక నిల్వలు ఉన్నాయని ప్రభుత్వ ఆదాయం కోసం గత ప్రభుత్వం ఇసుక రీచులని ఏర్పాటు చేసింది. అయితే ఇసుక పాలసీలోని లోపాలను సద్వినియోగం చేసుకుంటున్న కాటారం, మహదేవపూర్ మండలాలకు చెందిన ఇసుకాసురులు క్యాష్ చేసుకుంటూ దర్జాగా ముందుకుసాగుతున్నారు.ఇందులో ప్రత్యేకంగా ఓ సామాజిక వర్గం రాజ్యమేలుతుండగా వారి ధన బలంతో ప్రజాప్రతినిధులు, అధికారులు కాస్తా మిన్నకుండిపోతున్నారు. ఆ సామాజిక వర్గంలో ఒక్కొక్కరికి రెండు నుండి పది వరకు లారీలు ఉంటుండగా వారంతా జీరో దందానే ఎంచుకుని ముందుకుసాగుతున్న తీరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతున్నది. వారంతా అధికారులు, ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుని ఇసుకాసురుల అవతారమెత్తుతుండగా వారిచ్చే ఆమ్దాన్ కు అధికారులు ఫిదా అవుతున్నారనేది ఓపెన్ టాక్.

మానేరును గుల్ల చేస్తున్నారు..

కాటారం మండలంలోని విలాసాగర్ పరిధిలో గల మానేరు గోదావరిని సమీప గ్రామలకు చెందిన బడా బాబులు గుల్ల చేస్తున్నారు. ప్రకృతి ప్రసాదమైన ఇసుకను యథేచ్ఛగా తోడుకుంటూ తీసుకెళ్తుండగా పట్టించుకోవాల్సిన అధికారులు జీ హుజూర్ అంటున్నారు. ఎలక్షన్ లో తాము పెట్టుబడులు పెట్టామని ఈ బిజినెస్ అంతా మాదేనంటూ అధికారులను బెదిరిస్తూ దొంగ దందాలకు తెరలేపుతున్నారు. నిత్యవసర ఇసుక పేరుతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ ఓ డంపును ఏర్పాటుచేసుకుంటున్నారు. ఆ తర్వాత డంపుని లారీల్లో లోడ్ చేసుకుని అర్ధరాత్రి పట్టణాలకు తరలిస్తున్నట్లు గ్రామస్తులే కోడై కూస్తున్నారు. దీన్ని పట్టించుకోవాల్సిన అధికారులు వీరికి రాజకీయ పలుకుబడి ఉందని భయపడుతుండగా దాన్నే అదనుగా మలుచుకుంటున్న సదరు బడాబాబులు అక్రమ దందాను దర్జాగా కొనసాగిస్తున్నారు.

క్వారీల్లో జీరో దందా

మహదేవపూర్, పలిమెల మండలాల్లో నడస్తున్న ఇసుక రీచుల్లో జీరో దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇసుక క్వారీలను దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్లు నిబంధనల పరంగా వ్యవహరిస్తే ఏం లాభముంటుందని అనుకుని అడ్డదారులు తొక్కుతున్నారు. ఈ క్రమంలో ఎంచక్కా జీరో దందాను ప్రోత్సహిస్తూ అక్రమార్జనకు తెరలేపుతున్న తీరు ప్రస్తుతం మహదేవపూర్ మండలంలో హాట్ టాపిక్ గా మారుతున్నది. తాజాగా ఆదివారం తెల్లవారు జామున కాటారం మండలంలోని మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద ఓ జీరో ఇసుకను తరలిస్తున్న లారీ పట్టుబడగా వారి వెంటే ఉన్న మరో మూడు లారీలు మహదేవపూర్లోని అయ్యప్ప టెంపుల్ వద్ద జీరో ఇసుకని పడేసి పారిపోయిన ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించింది.

ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబిత

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: యుద్ధప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులురాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయన్నారు. వరంగల్– ఖమ్మం – నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేస్తామని దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని తెలిపారు. డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది జాబితా ప్రచురించాలని ఆదేశించారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అక్షర దర్బార్, శాయంపేట: పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ రెడ్డినాయక్, మాజీ సర్పంచ్ పోతు కృష్ణమూర్తి అన్నారు. శాయంపేట మండలంలోని సూర్యానాయక్ తండ గ్రామంలో సోమవారం రైతులతో కలిసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డినాయక్, పోతు కృష్ణమూర్తి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి స్వయంగా రైతులు వచ్చి పత్తి విక్రయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అజ్మీర లక్ష్మణ్, సూర్యానాయక్ తండ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడియా రవీందర్, గంగిరేణిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రమేష్, లావుడియ జగన్, బానోతు రవి, లావుడియ జితేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

విద్యుత్ షాక్ తో రైతు మృతి

బోరింగ్ తండాలో విషాదం

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం శ్రీహనుమాన్ తండా గ్రామ పంచాయతీ బోరింగ్ తండాలో విద్యుత్ షాక్తో రైతు మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. సోమవారం ఉదయం పొలానికి నీళ్లు కట్టడానికి వెళ్లిన బానోత్ రాంజీ (58) మధ్యాహ్నం అయినా ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా కనిపించకపోవడంతో బావిలోకి దూకి పరిశీలించారు. బావిలో బానోత్ రాంజీ మృతదేహం లభ్యమవడంతో బయటకుతీశారు. కాగా, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను చూసి కుటుంబ సభ్యులు విద్యుత్షాక్కు గురై చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

అక్షర దర్బార్, పరకాల : రాష్ట్రంలో రూ.8వేల కోట్లకు పై పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు డైమండ్స్ మెంట్లు విడుదల కాక ప్రింటింగ్ లో ఉండడంతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తమ కోర్సులు పూర్తి చేసుకున్న తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, మండల నాయకుడు హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి సాయి తేజ, వరుణ్, వినయ్, అరుణ్, శాంతి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పరకాలలో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

అక్షర దర్బార్,తొర్రూరు: పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధరి సిద్దు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధరి సిద్ధూ మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహేష్, రవి, గణేష్, మనోజ్, కార్తీక్, సాయి, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధరే లక్ష్యం..

- మంత్రి కొండా సురేఖ
- ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

అక్షరదర్బార్, వరంగల్: రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని కొండా సురేఖ చెప్పారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సురేఖ

కేంద్ర మంత్రి రోడ్డుపై ధర్నా చేయడమేంటి?

బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్

అక్షరదర్బార్, జనగామ: బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే విషయం మర్చిపోయి రోడ్డుపై కూర్చొని ధర్నా చేయడానికి సిగ్గుండాలంటూ స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ అమాయకులైన విద్యార్థులను, నిరుద్యోగులను అడ్డుపెట్టుకుని అనవసరమైన ఆందోళనలు చేస్తూ వారిని పెడదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణకు కేంద్ర నుంచి ఏం సాధించని బీజేపీకి మాట్లాడేందుకు ఏంహక్కు ఉందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2 లక్షల ఉద్యోగా లు ఇస్తామని చెప్పిందని, కనీసం 2 వేల ఉద్యోగాలు కూ డా ప్రకటించ లేదన్నారు. బీజేపీ నాయకులు ఒకరు హైడ్రా ను సమర్థిస్తే, మరొకరు విమర్శిస్తున్నారని, ఒకరు మూసీ ప్రక్షాళన చేయాలంటూ మరొకరు వద్దంటూ మాట్లాడడం వారిలో వారికి క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని కడియం శ్రీహరి స్పష్టం చేశారు.



- తొలిరోజు ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్..
- నేటి నుంచి 27వ తేదీ వరకు పరీక్షలు
- మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరు
- 46 పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
- ప్రతి సెంటర్ వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్

నిఘా నీడలో..

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది. 563 పోస్టుల భర్తీ కోసం సోమవారం నిర్వహించిన పరీక్షకు మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం పన్నెండున్నర నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించిన అధికారులు, 1:30 గంటలకు గేట్లు మూసివేశారు. ఆలస్యంగా వచ్చిన పలువురిని ఎగ్జామ్ రాసేందుకు అనుమతించలేదు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఇవాళ్టి నుంచి 27వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఎగ్జామ్ సెంటర్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. పరీక్షలను వాయిదా వేయాలని ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని 46 పరీక్ష కేంద్రాల వద్ద ఆయా కమిషనర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు.

జీపీఎస్ ట్రాకింగ్ ..

163 సెక్షన్ విధించడంతో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఐదుగురికి మించి ఉండేందుకు వీల్లేదు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఎస్సై ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుల్ సహా మొత్తం ఆరుగురు కానిస్టేబుళ్లు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఎగ్జామ్ రూమ్, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించారు. పరీక్షలకు సంబంధించి రోజూ ప్రశ్నపత్రాలు, జవాబుపత్రాలను జీపీఎస్ ట్రాకింగ్ అమర్చిన వాహనాల్లో తరలించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో నిర్దేశిత మార్గాల్లోనే ఆ వాహనాలు ప్రయాణించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. తొలిరోజు పరీక్ష ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

వరంగల్, భూపాలపల్లి హెడ్ క్వార్టర్ లో పోలీస్ వందనం చేస్తున్న సీపీ, ఎస్పీ

వీరులారా వందనం

- పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా ఫ్లాగ్ డే
- మిషన్ హస్పిటల్ వరకు భారీ ర్యాలీ..
- పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు..

అక్షరదర్బార్, హన్మకొండ: శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్‌తోపాటు వరంగల్, హనుమకొండ కలెక్టర్లు డా.సత్యశారద , ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి, డీసీపీలు షేక్ సలీమా, రవీందర్ తదితరులు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు వుంచి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరులు చూపిన మార్గంలో ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని అన్నారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులతోపాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్,భూపాలపల్లి: విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణిమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకుని జిల్లాలోని అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్, ఎస్పీ, ఓఎస్ డీ బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భంలోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఓఎస్ డి. బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వు ఇన్ స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.